క్లుప్తంగా

24న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

గరిడేపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కన్నంతరెడ్డి వనజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలి

మునగాల : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని నర్సింహాపురంనకు చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ కోరారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వహిస్తుందన్నారు. ప్రభుత్వం పాలనను పక్కనపెట్టి రాజకీయాల మీద దృష్టిపెట్టి ప్రతిపక్ష నాయకులు, ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలను ప్రోత్సహించే పనిలో ఉండడం బాధాకరమన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దందాను అరికట్టాలి

హుజూర్‌నగర్ : కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దందాను అరికట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.నవీన్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తూ రశీదు ఇవ్వడం లేదని ఆరోపించారు. కళాశాల ఫీజులతో పాటు, పాఠ్య, నోట్ పుస్తకాల పేరిట వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ఎం.వీరబాబు, టి.సతీష్, జి.అబ్రహం, బి.ఆదినారాయణ, నరేష్, ప్రేమ్, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

బూరుగడ్డ ఆలయంలో కుంకుమార్చన


గోమాత పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సహస్ర కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, సహస్ర నామ కుంకుమార్చనలు, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, శ్రీగోదాదేవికి ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామావళి, అలంకరణ, గోపూజ, అనంతరం ఆరగింపు, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నీట్ కుంభకోణంపై విచారణ జరపాలి

మోతె : నీట్ పరీక్ష కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నాయన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ములుగూరు గోపాల్‌రెడ్డి, కొక్కిరేణి సత్యనారాయణ, దోసపాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు

మునగాల : మండలంలోని మొద్దులచెరువు స్టేజీ నుంచి మోతె మండల కేంద్రం వరకు రేపాల మీదుగా డబుల్ రోడ్డు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని రేపాల ఎంపీటీసీ సభ్యుడు సొంపంగు మోహన్ తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గురువారం రాత్రి హైదరాబాద్‌లో ఆయన ఛాంబర్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మునగాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి సహకారంతో రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ముడావత్ జగన్, కుర్ర సైదానాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, తరుణ్, సిపాయి, శివ, రమేష తదితరులు ఉన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత


హుజూర్‌నగర్‌లోని కోర్టు ఆవరణలో యోగాసనాలు వేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది


హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు


నేరేడుచర్లలో..


చిలుకూరు : చెన్నారిగూడెంలో యోగా చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

హుజూర్‌నగర్ : యోగా చేయడంతో మానసిక ప్రశాంతత లభించడంతో పాటు శరీరం దృఢంగా తయారవుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక జిల్లా అదనపు న్యాయస్థానం, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాల సిబ్బంది తాటి విజయభాస్కర్ రెడ్డి, సైదానాయక్, జబ్బార్, రవికుమార్, మాధవి, సరస్వతి, రమాదేవి, రవినాయక్, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, చక్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో..

హుజూర్‌నగర్ పట్టణంలోని క్యాంపు హైస్కూల్, ఎస్ఆర్ఎం స్కూల్, శ్రీచైతన్య, పెరల్స్ పాఠశాలల్లో శుక్రవారం యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.

యోగాతో ఆరోగ్యంగా జీవించొచ్చు

కోదాడరూరల్ : యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని ఎంపీపీ మల్లెల రాణిబ్రహ్మయ్య, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని మహిళా మండలిలో మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో కనకదుర్గ, ముత్తవరపు లక్ష్మి, విజయ, మాతంగి శైలజ, లక్ష్మీదేవి, భారతి, జ్యోతి, ప్రమీల, కృష్ణవేణి, తిరపతమ్మ ఉన్నారు.

కోదాడ కోర్టులో ఘనంగా యోగా డే

కోదాడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య మాట్లాడారు. యోగాసనాలు వేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సెకండ్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె.మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు, న్యాయవాదులు ఉయ్యాల నర్సయ్య, మంద వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

యోగాతో మానసిక ఉల్లాసం

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రతిరోజూ యోగా చేయడంతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం లభిస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఈఓ గజగంటి ప్రభాకర్, సూపర్‌వైజర్ పద్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగగిరి జెడ్పీహెచ్ఎస్‌లో..

లింగగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీ బహ్మారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం చేయించారు. హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం తదితర గ్రామాలు, మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, ఎంపీడీఓ గిరిబాబు, కార్యదర్శి పూల శ్రీను, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, లయన్స్, వాసవీ, వనితా క్లబ్‌ల సభ్యులు తదితరులు ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గరిడేపల్లి : యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని ఎంపీడీఓ కన్నంతరెడ్డి వనజ అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంతో పాటుకీతవారిగూడెం తదితర గ్రామాల్లోనిప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా డేను ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లిలో ఉపాధి కూలీలతో అధికారులు యోగా చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షురాలు బండారు కవిత మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ప్రతిరోజూ యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, ఎస్‌కె.మల్సూర్, బండారు శోభారాణి, పరబ్రహ్మచారి, మల్సూర్, వీరన్నగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి యోగా ఉపయోగకరం

గరిడేపల్లి : ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగకరమని వాసవీ క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్‌కుమార్ అన్నారు. యోగా డే సందర్భంగా శుక్రవారం గరిడేపల్లిలోని యోగా శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి, సుధా బ్యాంక్ హుజూర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ ఇలింద్ర సురేష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు పాలిశెట్టి ధనమ్మ, ప్రధాన కార్యదర్శి కల్పన, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమాల్లో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


గరిడేపల్లి : యోగాసనాలు వేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు, తదితరులు


కోదాడరూరల్ : మహిళా మండలిలో యోగాసనాలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు


నడిగూడెం : కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో..


మేళ్లచెరువులో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు


హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరి పీహెచ్‌సీలో యోగాసనాలు వేస్తున్న వైద్య సిబ్బంది

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మఠంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్‌రన్‌మియా ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మఠంపల్లి మండలంలోని రామచంద్రాపురంతండా, క్రిష్ణాతండా, భీమ్లాతండా, సుల్తాన్‌పూర్‌తండా గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో నిర్వహించిన పంచాయతీ వర్కర్ల సంఘం (సీఐటీయూ అనుబంధ సంఘం) సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యం పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు వారి వేతనాల విషయాన్ని మాత్రం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. వేతనాలు చెల్లింకపోతే పారిశుద్ధ్య పనులు నిలుపుదల చేసి నిరసనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశాల్లో మండల కమిటీ అధ్యక్షుడు ఇంటి రవి, నాయకులు భూక్యా పాండునాయక్, భూక్యా సైదా, రామావత్ లక్ష్మి, బానోతు నాగలక్ష్మి, దరావత్ సీతా, మాలోతు కోటానాయక్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రాపురంతండాలో మాట్లాడుతున్న సయ్యద్‌రన్‌మియా

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

మోతె : ఐదు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ హరిసింగ్‌కు మండలానికి చెందిన పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పాడవంగి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, నాగమణి, తిరపతయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బొకే అందజేస్తున్న సైదులు

మునగాల : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గురువారం రాత్రి సామాజిక కార్యకర్త గంధం సైదులు హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండలానికి 108 వాహన సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, మునగాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేసి 24 గంటల వైద్య సౌకర్యంతో పాటు పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని, మండల కేంద్రంలోని మజీద్ ఎదుట అసంపూర్తిగా ఉన్న సర్వీసు రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి, ముకుందాపురం మాజీ ఉపసర్పంచ్ పనస నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సోమమ్మ మృతి సీపీఐకి తీరని లోటు

గరిడేపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సీపీఐ నాయకురాలు కందుల సోమమ్మ మృతి సీపీఐకి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో సోమమ్మ మృతదేహాన్ని ఆయన సందర్శించి పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు కడియాల అప్పయ్య, కార్యదర్శి మామిడి శ్రీను, కందుల వెంకటేశ్వర్లు, చెనగాని సాంబయ్య, ఆదూరి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

హుజూర్‌నగర్ : సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాల పట్ల పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాత్రలు వేయించాలి

అర్వపల్లి : నులిపురుగు నివారణ మాత్రలు 2నుంచి 19ఏళ్లలోపు పిల్లలందరికీ వేయించాలని కుంచమర్తి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం రత్నకుమారి కోరారు. శుక్రవారం పాఠశాలలో పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేయించారు. ఈ మాత్రలతో పిల్లల్లో ఎదుగుదల ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎ.రవీందర్‌రెడ్డి, ఏఎన్ఎం తొప్పెట్ల నాగరాణి, ఉపాధ్యాయురాలు జె.కవిత, అంగన్‌వాడీ టీచర్ ఎస్‌కె.రజియా, ఆశ కార్యకర్త పగిళ్ల విజయ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

కోదాడరూరల్ : పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులు నిబంధనలు పాటించకుండా నడిపితే సదరు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తప్పవని ఎంవీఐ వెంకటయ్య హెచ్చరించారు. శుక్రవారం కోదాడ మండల పరిధిలోని రవాణాశాఖ సరిహద్దు చెక్‌పోస్టులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పాఠశాలలు, కళాశాలల బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యాసంస్థల వాహనాలు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫిట్నెస్ కలిగి ఉండాలన్నారు. అన్ని ధ్రువపత్రాలను తనిఖీ చేయించుకొని రవాణాశాఖ అనుమతి పొందాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా బస్సులు నడిపిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు దీప్తి, ఆదిత్య, సిబ్బంది ఉన్నారు.


బస్సుల ఫిట్‌నెస్ పత్రాలు పరిశీలిస్తున్న ఎంవీఐ వెంకటయ్య

తారక్‌నాథ్ సేవలు చిరస్మరణీయం


తారక్‌నాథ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

కోదాడరూరల్ : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తారక్‌నాథ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు బ్యాంకు ఉద్యోగులు అన్నారు. శుక్రవారం కోదాడలో ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగుల యూనియన్ ఆవిర్భావ దినోత్సవం, తారక్‌నాథ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్డులో గల బ్రాంచ్‌లో తారక్‌నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఉద్యోగుల సంఘాన్ని స్థాపించి వారి హక్కులకై పోరాడి తారక్‌నాథ్ అండగా నిలిచారన్నారు. అనంతరం అనాథాశ్రమం, ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు నాగిరెడ్డి, వెంకటరత్నం, చిట్టిబాబు, షరీఫ్, సూర్య, దేవదాసు, నందనరెడ్డి, పవన్‌శర్మ, ఉమామహేష్, రాము, అరుణ్, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబానికి భరోసాగా..

- రూ. 2.5 లక్షల ఆర్థికసాయం

నేరేడుచర్ల : ప్రమాదవశాత్తు కిందపడి కోమాలోకి వెళ్లిన వ్యక్తి కుటుంబానికి నేరేడుచర్లకు చెందిన యారవ సురేష్ మిత్రం బృందం రూ. 2.5 లక్షల ఆర్థికసాయం భరోసాగా నిలిచారు. వివరాలు.. నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన కొడ్జెటి సురేష్ చాలా రోజుల క్రితం గరిడేపల్లి మండలం ఎల్‌బీనగర్‌లో నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. బతుకుదెరువు కోసం నేరేడుచర్ల మండల కేంద్రంలో కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించారు. కానీ నేరేడుచర్లలో వ్యాపారం సరిగా నడవకపోవడంతో అదే వ్యాపారాన్ని ఖమ్మంకు మార్చారు. ఖమ్మంలో 8 నెలల క్రితం సురేష్ ప్రమాదవశాత్తు కిందపడడంతో తలకు గాయాలై మెదడులో రక్తం గడ్డకట్టి కోమాలోకి వెళ్లాడు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబసభ్యులు ఇప్పటివరకు రూ. 30 లక్షలు అప్పు చేశారు. దీంతో నేరేడుచర్లకు చెందిన యారవ సురేష్, సుంకరి క్రాంతికుమార్‌ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన రెండున్నర లక్షల రూపాయలను శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య బైక్ షోరూం అధినేత అన్నెం బుచ్చిరెడ్డి, కట్టు రామకృష్ణ, చెన్నపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, అంజద్‌ఖాన్ తదితరులు ఉన్నారు.


సురేష్ కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న యారవ సురేష్ మిత్ర బృందం

అరుంధతిరాయ్‌పై కేసు ఉపసంహరించుకోవాలి

నేరేడుచర్ల : కవి, రచయిత అరుంధతిరాయ్‌పై పెట్టిన అక్రమ కేసును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన వారిపై అక్రమ కేసులను బనాయించడం సరైంది కాదని ఆయన అన్నారు. 2014లో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన అరుంధతిరాయ్‌పై తప్పుడు కేసులు బనాయించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కరుణాకర్, గంగన్న, శ్యామల, లక్ష్మి, పావని, సత్యక్క, మరియమ్మ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న కొత్తపల్లి శివకుమార్

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి


కోదాడరూరల్ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శుక్రవారం హుజూర్‌నగర్‌లోని బీసీ భవనంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బి.గోవిందరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు, నాయకులు జి.అంజియాదవ్, జి.దీప, నరసింహచారి, శేఖర్, వెంకటేశ్వర్లు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని పాలెఅన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 13వ వర్ధంతిని శుక్రవారం నేరేడుచర్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ధనుంజయ నాయుడు, రాపోలు నవీన్, నాగార్జున, జగన్నాథ చారి, సత్యం, సతీష్‌రెడ్డి, వెంకన్న, వెంకట్, శ్రీను, శ్రీధర్, రాంబాబు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.


నేరేడుచర్లలో..

జయశంకర్ ఆశయాలను సాధించాలి

కోదాడరూరల్ : తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ఆశయాలను సాధించాలని పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం, ఎడమ కాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సీనియర్ ఉద్యమకారులు రాయపుడి వెంకటనారాయణ, కౌన్సిలర్లు సూర్యనారాయణ, షఫీ, యాదగిరి, నాయకులు బగ్దాద్, బషీర్, వీరభద్రచారి, సత్యనారాయణ, తిరపతయ్య, ప్రకాష్ తదితరులు ఉన్నారు.


నడిగూడెం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


హుజూర్‌నగర్ : జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు


చిలుకూరు : పాలెఅన్నారంలో నివాళులర్పిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు